


కథ

# ముల్లు

-వి. వాణీమోహన్

ఆటల్లో, చదువులో ప్రథమశ్రేణిలో నిలిచిన కొడుకు సారథికి డ్డాక్టర్నే వెతికి పెళ్లి చేసి పెద్ద నర్సింగ్ హోమ్ కట్టించాలన్న తాపత్రయంతో ఉంది భవాని. ''సారథీ అభిప్రాయం తెల్సుకోకుండా సంబంధాలు చూస్తున్నావు. తనకి కాబోయే భార్యని ఎంచుకున్నాడేమో'' అన్నాడు అన్నయ్య కుమార్.

''లేదురా మనం మెచ్చిన పిల్లనే చేసుకుంటాడు. అదీ డ్డాక్టర్నే'' అంది స్థిరంగా.

''కాఫీడే షాపులో ఐస్‌క్రీమ్ పార్లర్‌లో ఒకమ్మాయితో చూశాను చాలాసార్లు'' అన్నాడు.

''వయసులో ఉన్న కుర్రాళ్లు, సినిమాలు, కాఫీలు అంటూ తిరుగుతారు. ఈ రోజుల్లో ఆడపిల్లలు కూడా బాగా తెగించారు. సిగ్గు, బిడియం మాట దేవుడెరుగు... తమకి ఏదైనా అపాయం జరగవచ్చని కూడా అనుకోరు'' అంది.

మర్నాడు అన్నతో వెళ్లి సారథిని ఆ అమ్మాయిని దూరం నుంచి చూసింది. చేతులు కలుపుకుని ఒకర్నొకరు ఆనుకుని వేరే ప్రపంచంలో వున్న వాళ్లని చూసి ఆశ్చర్యపడింది. 'ఇంతోటి అప్సరసతోనా వీడు తిరుగుతున్నది అనుకుంటే' కోపం వచ్చింది.

వెంటనే 'రక్ష డిటెక్టివ్ ఏజన్సీ'ని కలిసి చెప్పింది- ''మా అబ్బాయి చదువు, అందం వున్న డ్డాక్టరు. ఎవరో పిల్ల మావాడ్ని ట్రాప్ చెయ్యాలనిచూస్తోంది. వివరాలు కావాలి'' అంది. ''కాస్త సీక్రెట్'' అంది.

''మా పేరు రక్ష అండీ రచ్చకీడ్చం'' అని భరోసా యిచ్చారు.

మర్నాడు వాళ్లు పంపిన వివరాలు చూసి ధైర్యం తెచ్చుకుంది. రేఖ ఫైనల్ ఇయర్ బియే. ఒక్కతే పిల్ల. గారాబం. తల్లితండ్రి ఉద్యోగస్థులు. పొలిటిషయన్లతో పెద్ద వ్యాపారస్తులతో బంధుత్వాలు స్నేహాలు లేని వాళ్లు. ఇల్లు, కారు తప్ప పెద్ద ఆస్తిపాస్తులు లేనివాళ్లు. చాలా సులభంగా సారధి దారిలోని ఈ ముల్లుని తప్పించవచ్చు అనుకుని తేలికగా నిట్టూర్చింది. చిన్నతనం! తనని హీరోలాగ చూస్తోందని సరదాపడుతున్నాడు. ఏ ప్రత్యేకత లేని ఈ రేఖని త్వరగా మరిచిపోతాడు అని సరిపెట్టుకుంది.

మర్నాడు అన్నను తీసుకుని రేఖ యింటికి వెళ్లింది. తమని పరిచయం చేసుకుంది. ఈ అపరిచితుల్ని చూసి రేఖ తల్లిదండ్రులు ఆశ్చర్యపడ్డారు. రేఖ తల్లి సుజాత ముందుగా తేరుకుని భర్త పురుషోత్తంని పరిచయం చేసింది.

''భవానిగారూ మీ ఫోటో పేపర్లలో చూస్తుంటాను. మీరు చాలా సేవా కార్యక్రమాలు నిర్వహిస్తుంటారు కదా. మొన్న ఎయిడ్స్ గురించి ఏర్పాటు చేసిన 'వాక్'లో నేనూ పాల్గొన్నాను'' అంది సంతోషంగా.

చాలా మర్యాద చేసింది భవానికి.

''చెప్పండి. మళ్లీ ఏదయినా కార్యక్రమం తలపెట్టారా?'' అంది ఆత్రంగా.

''అబ్బే, అదేం కాదు. ఈ అమ్మాయి రేఖ కద. ఈ ఏడాది ఫైనల్ యియర్ అనుకుంటా.

ఆంధ్రభూమి దిన పత్రిక ఉగాది కథలపోటీలో ఎంపికైన కథ

ఫస్ట్ క్లాస్, ఫస్ట్‌రాంకు వస్తుందా?'' అంది.

రేఖ సిగ్గుగా ''ట్రై చేస్తున్నాను'' అంది.

''గుడ్. చదువు తప్ప మరో ధ్యాస ఉండకూడదు. జీవితంలో పైకి రావాలన్నా, ఏదన్నా సాధించాలన్నా ఇప్పుడే పునాదులు వేసుకోవాలి. పోస్టుగ్రాడ్యుయేషన్, ఎం.బి.ఏ లేదా సివిల్ సర్వీస్ పరీక్షలు... ఎన్నో అవకాశాలున్నాయి ఈతరం యువతకి. వేరే వ్యాపకాలు అంటే ప్రేమ, పెళ్లి లాంటి వాటికి బోల్డంత సమయం ఉంది'' అంది రేఖని నిశితంగా చూస్తూ.

సుజాతకి రేఖ మీద ఆవిడ దాడి ఏమిటో, దాని భవిష్యత్తుతో ఏం చేయవచ్చో ఎందుకు చెప్తోందో అర్థం కాలేదు.

పురుషోత్తం కల్పించుకుని ''రేఖకి రాంకు రాదేమోగాని ఫస్ట్‌క్లాస్ గ్యారంటీ. మాకు ఈ అమ్మాయి ఒక్కత్తే. బాగా చదివిస్తాము'' అన్నాడు.

''తెలివైన మాట అన్నారు. మా సారధి డాక్టరు. వాడికి డాక్టరైన అమ్మాయినే పెళ్లి చేసి నర్సింగ్ హోమ్ కట్టించాలని నా ఉద్దేశ్యం. చదివిన చదువుకి సార్థకత చేకూర్చుకునే ప్రయత్నంలోనే ఉన్నాడు. రేఖా నువ్వు చిన్నపిల్లవి. నీకు సారధి మీద ఏదన్నా ఆశలుంటే నిరాశే అవుతుంది. అతని జీవితంలో నీకు సరైన స్థానం లేదు. బాగా చదువుకుని మంచి ఉద్యోగం చెయ్యి. నీకు సరిపడిన జోడీ దొరుకుతాడు. ఇది చెప్పడానికే వచ్చాను ఒకే.'' అని దర్జాగా తలపంకించి, నమస్కరించి వెళ్లిపోయింది.

సుజాత పురుషోత్తం కలవరపడ్డారు. రేఖ భవాని కొడుకుతో తిరుగుతోందని కనిపెట్టలేకపోయినందుకు బాధపడ్డారు. గడపలోకి వచ్చి హెచ్చరించి వెళ్లిన వ్యక్తి స్వయంశక్తితో జీవితం మలుచుకుని ఓహో అనిపించుకుంటున్న ధీమంతురాలు.

''రేఖని బాగా చదివేలాగా కనిపెట్టి చూడాలి సుజాతా!'' పురుషోత్తం అన్నాడు.

''ట్యుటోరియల్స్‌కి వెళ్తున్నావు. చాలకపోతే స్పెషల్ కోచింగ్ జనరల్ నాలెడ్జికి తీసుకువెళ్తాను శ్రద్ధగా చదువు'' అని రేఖని హెచ్చరించాడు.

★ ★ ★

''సారధితో మనం రేఖని కల్సినట్లు చెప్పు'' అంటున్న అన్న మాటని గౌరవించి సారధిని పిలిచింది గార్డెన్‌లోకి. టీ త్రాగుతూ చెప్పింది మనసులోని మాట.

''నాన్నా, సారధి, నువ్వు ఈమధ్య తరుచు ఐస్‌క్రీమ్ తినిపిస్తున్న రేఖని కలిశాను'' అంది.

సారధి ఏమీ తొణకలేదు.

అతనివైపే చూస్తూ చెప్పింది. ''బాగా చదువుకుని రాంకుల్లో పాసై సివిల్ ఎగ్జామ్స్ రాయమన్నాను. డాక్టర్ కాదు కద, నీకు తగిన జోడి ఎలా అవుతుందిరా? ఏ కల్లక్టరో అయితే మనం చేపట్టిన సేవా కార్యక్రమాలకయినా రాణింపు తేగలదు. నువ్వు ఢిల్లీలో ఎం.ఎస్. చెయ్యాలి, సూపర్ స్పెషాలిటీ చెయ్యాలి. అది నీ భవిష్యత్తు, నా కోరిక. ఏ ప్రత్యేకతా లేని రేఖ నీకు నచ్చి ఉండవచ్చు. కానీ నీ జీవితం పంచుకోవడానికి తగదు'' అంది స్పష్టంగా.

''ఏడాది క్రితం ఓ పార్టీలో పరిచయమైంది.



(ఫ్రెండ్స్)తో చాలాసార్లు కాఫీలకి, ఐస్‌క్రీమ్‌లకి వెళ్తున్న మాట నిజమే. తెలివైన, మంచిపిల్ల అమ్మా. తన వాళ్లు అనుకునే వాళ్లని ఎలా చూసుకోవాలో తెలిసిన పిల్ల. నాకేం సమస్య లేదు. మన నర్సింగ్ హోమ్ మానేజ్ చేయగలదు. హాస్పిటల్ మానేజిమెంటు కోర్సు చేస్తుంది'' అన్నాడు తేలిగ్గా.

''నేనూ ఆ విషయం ఆలోచిస్తాను, ముందు డిగ్రీ అవనీ'' అంది తాపీగా.

కాస్త ఆగి ''డాక్టర్ మనోహర్ సీనియర్ కార్డియాలజిస్టు ఢిల్లీలో. ఆయన పర్యవేక్షణలో నువ్వు ఎం.ఎస్. చెయ్యాలి. నిన్ను రేపు ఫ్లయిట్‌లో పంపమన్నారు. ఒక వారం ఆయనతోనే ఉండి ఆయన చూపించిన హాస్టల్‌కి మారుదువుగాని. ఇదిగో రేపు ఉదయం ఫ్లయిట్ టికెట్టు'' అని చేతికిచ్చింది.

సారధి మరేమీ సంభాషణ పొడిగించకుండా వెళ్లిపోయాడు. కావాల్సిన పేపర్సు సర్దుకుని ఢిల్లీ వెళ్లిపోయాడు.

''నువ్వు సారధి లెవెల్ మనిషివి కావు'' అని భవాని స్పష్టం చేసిన దగ్గర్నుంచి రేఖ దిగులుగా అయిపోయింది. ఏర్‌పోర్టు నుండి సారధి, చేసిన ఫోను వల్ల భవాని అతని భవిష్యత్తు ఎంత పకడ్బందీగా రూపొందించిందో అర్థమైంది రేఖకి.

'ఈ జన్మకి తను డాక్టరవలేదు.

## ముద్దుకి హద్దేలేదు!

**బాలీవుడ్‌లో గ్రూప్ డాన్సర్‌గా కెరీర్ ఆరంభించిన కౌష 'ప్రేమాయనమః' సినిమాతో టాలీవుడ్‌లోకి వచ్చింది. ఇటీవలే 'అత్తిలి సత్తిబాబు'లో ఓ నాయికగా నటించిన కౌష బికినీల్లాంటి గ్లామరస్ డ్రెస్సుల గురించి మాట్లాడుతూ 'జనాలు సినిమాలు చూసేది హీరోయిన్ల అందాల కోసం. అలాంటప్పుడు బికినీలు ధరించినా తప్పు లేదు. అలాగే అవసరమైనప్పుడు తెరపై ముద్దు సీన్లలో నటించడానికి కూడా వెనకాడనవసరం లేదు' అని డేరింగ్‌గా చెబుతోంది.**

ఇంకేదన్నా చేసి ఆవిడ్ని మెప్పించలేదు. తనకి సంగీత, సాహిత్యాల్లో కూడా గొప్ప ప్రవేశం లేదు. నిజంగానే సారథికి తను తగదు. అతను అందని చందమామ అన్నది నిజం' అని దుఃఖప డుతూ ఒంటరిగా ఒక వారం గడిపింది.

యాంత్రికంగా కాలేజీకి వెళ్లివస్తూ పుస్తకాల ముందు కూర్చునేది. పరీక్షలు ఏం రాసిందో ఎలా రాసిందో అంచనా వేసుకోలేక భయంతో బెంగతో గడిపింది. సుజాత రేఖ ముభావం పెద్దగా పట్టించుకోలేదు. ''నువ్వేమిటే దిగులా? ఆ పిల్లాడు నిజంగా యిష్టపడితే నీవైపే మొగ్గు తాడు. అంతేగాని ఆ పొగరుబోతు ఆవిడ మాట లెక్కేమిటి? చెంప దెబ్బకొట్టినట్లు చదివి సివిల్స్ సెలక్షన్ తెచ్చుకో. ఆ పిల్లాడి చదువు కూడా అవాలి కదా. ఈలోగా నీ సత్తా చూపించు వెతు క్కుంటూ వస్తుంది ఆవిడ'' అంది కూతుర్ని ఉత్సాహపరుస్తూ.

కూతురి సత్తామీద అంత ధీమా లేని పురు షోత్తం ''టీవీ, సినిమాలు మానెయ్యి, లైబ్రరీకి రోజూ తీసుకెళ్తాను. నా కొలీగ్ పిల్లలు యిద్దరు కూడా సివిల్స్‌కి ప్రిపేరవుతున్నారు. వాళ్లని పరి చయం చేస్తాను'' అన్నాడు.

డాక్టర్ మనోహర్ వెంట హాస్పిటల్‌కి వెళ్తూ సారథి ఢిల్లీలోనే ఉండిపోయాడు. ఆయన చూసే కేసుల్ని గమనిస్తూ వేరే ప్రపంచంలో మునిగిపోయాడు. రేఖ గుర్తు వచ్చినప్పుడు ఫోను చేసి ఎంతో ఉత్సాహంగా తన ఢిల్లీ కులాసా కబుర్లు చెప్పేవాడు. 'బాగా చదువు రేఖా' అంటూ ఉత్సాహపరిచేవాడు.

ఫోను చేస్తున్నాడన్న సంతోషం కంటే అతను తనకి దక్కడేమోనన్న భయం ఎక్కువైపో యింది. హఠాత్తుగా ఒకసారి సారథి వచ్చి ఐస్ క్రీమ్ పార్లర్‌లో కలిసి అతని భవిష్యత్తు కలల గురించి చెప్పాడు. ఎందుకో రేఖకి ఆ కలలలో తనకి చోటు లేదేమోననిపించింది. అదే పైకి అంది దీనంగా. సారథి వెంటనే 'నాతోరా' అని దూరంగా ఊరు చివరనున్న పార్కుకి తీసుకువె ళ్ళాడు కారులో.

గుబురుగా వెదురుపొదలున్న చోట కూర్చుని రేఖ చేతులు నిమురుతూ ధైర్యం చెప్పాడు. మొదటిసారిగా చేతులు వొదిలి ముఖం అంతా ముద్దులు పెట్టాడు. ఆ అపూర్వ సౌఖ్యం యిద్దరూ అనుభవిస్తూ సమయం ఎంత గడి చిందీ గమనించలేదు. ముద్దుల సౌఖ్యం తనివి తీర లేదు. మరింకేదో కావాలన్న తహతహతో పచ్చ గడ్డి మీద వాలి ఒకర్ని ఒకరు తాకుతూ తడు ముతూ ఒకరిలో ఒకరు లీనమైపో యారు. ఆ మసక చీకటిలో ఏకమై నారు. తొందరప డ్డామని బాధ పడ లేదు. ''నువ్వు నాకు కావాలి'' అని ఆమెకి నమ్మకం కలిగిం చాలని అతను; ''నీకే నేను అంకితం'' అన్న భావం అతనికి కలగాలన్న ఆమె తాపత్రయం అది. అవసరం అని సరిపెట్టుకున్న ఈతరం యువతకి ప్రతీకలైన సారథి రేఖలు భారంగా ఇళ్లకి చేరారు.



సారథి ''వస్తాను'' అన్నప్పుడల్లా భవాని ''నేనే వస్తున్నాను'' అంటూ ఢిల్లీ వెళ్లి కొడుకుని కల్సి వచ్చేసేది. ఫోనులతో సరిపెట్టుకోవల్సి వచ్చి నందుకు బెంగతో, అతని సాన్నిధ్యం కోరు కుంటూ నిరాసక్తత పెంచుకున్న రేఖ సారథి అమెరికా వెళ్లిపోతున్నాడని విని కృంగిపోయింది. ఇంకా రెండు మూడేళ్లు సారథి కనపడడేమో ఎలా అని మథనపడింది. ఫోన్లు కూడా తగ్గిపో తాయి. అమెరికాకి తనెలా ఫోను చేయగలదు? చాలా డబ్బు అవుతుంది. తనకి ఇంట్లో కంప్యూ టర్ లేదు. సారథి ఉండే చోట కూడా ఇంట ర్నెట్ వెసులుబాటు లేదుట. ''మీ యింట్లో పీసీ వుంటే నేను తిప్పలు పడి మెయిల్ చేస్తాను. నేను కొంచెం సర్దుకున్నాక ఛాటింగ్ చేయ వచ్చు మనం. ఐ లవ్ యు, ధైర్యంగా వుండు'' అని ఓదార్చాడు ఫోనులో.

''నా కోసం పీసీ నాన్న కొంటారు కాని నాకు రాంకు రావాలన్నారు'' అంది బేలగా.

''ఓస్ అంతే కద..తెచ్చుకో'' అన్నాడు నవ్వుతూ.

'పరీక్షలు ఎప్పుడో రాసేశాను. ఫస్ట్ క్లాసు కూడా రాదేమో' అనుకుంది దుఃఖంతో. 'పిచ్చుక పావురంలాగ ఎగరగ లదా?' అని కళ్లు తుడుచుకుంది.

రేఖ మనసు మళ్ళించాలని సుజాత ''కాస్త అలమారలు సర్దుదాంరా. డిన్నర్ ప్లేట్లు దుమ్ము తుడిచిపెట్టు'' అంటూ హడావుడి చేసింది. నిరాసక్తతతో తల్లికి సాయం చేసింది. ''నేను టీ చేస్తాను ఆ క్రొత్త బిస్కట్ల టిన్ తెరు, అదే చేత్తో ఎక్స్‌పైరీ డేట్ చూసి టిన్డ్‌ఫుడ్ అవతల పారెయ్యి. అలమరలో కొన్ని ఆ మూల మూలుగుతున్నాయి చూడు'' అంటూ టీ చేయడానికి వెళ్లింది.

సర్దుతుండగా 2 ఫిష్ టిన్నులు కనపడ్డాయి రేఖకి. 4 నెలల క్రితమే తారీఖు మురిగిపో యాయి. మిగిలినవి అన్నీ తీసేసి క్రొత్త బిస్కట్లు తెరిచి, ఈ ఫిష్ టిన్నులు రెండూ గది లోకి పట్టుకు వెళ్లింది. నెమ్మదిగా తల్లి చూడ కుండా ఒక బౌల్‌లో అన్నం పెట్టుకుని గదిలోకి వెళ్లి రేడియో పెట్టుకుని రేఖ పడుకుంది. ''స్నానం చేసి రెస్టు తీసుకో'' అని సుజాత హెచ్చరించింది.

నెమ్మదిగా ఆ టిన్నులు తెరిచి అన్నంలో కలి పేసి తినేసింది. వాంతి వస్తున్నా అణుచుకుని నోట్లో ఒక చిన్న పిప్పర్‌మెంటు వేసుకుని పడు కుంది రేఖ.

## పూనమ్ దశ తిరిగేనా!

**'బాస్' సినిమాలో నాగార్జునతో కలిసి నటిం చిన అందాల భామకి తెరపై అందాలు ఆరేయ డంలో అంతగా మొహమాటాలు లేవు. కానీ ఆ సినిమా పరాజయంతో ఆమెకి చెప్పుకోదగిన అవకాశాలు రాలేదు. అయితే రాబోయే 'వేడుక' సినిమాలో కూడా పూనమ్ బజ్వా తన 'గ్లామర్'ని వెండితెరపై ఎంచక్కా ఆవిష్కరిస్తోం దని ఈ సినిమా కొంతయినా ఆమె కెరీర్‌కి మేలు చేయవచ్చని సినీ జనాలు ఊహిస్తున్నారు. మరి పూనమ్ లక్ ఎలా వుందో?**

'అమ్మ, నాన్నలకి బై బై' అనుకుంది. స్నేహితులందర్నీ పేరు పేరునా తల్చుకుని బై చెప్పింది. ఆఖరున సారధిని తల్చుకుంది. నా జీవితానికి నువ్వు సారథివి కాలేవు. పూలరథం లాంటి నీ జీవితంలో నువ్వు చోటు యిచ్చినా ఎక్కలేని అసమర్థురాలిని. పార్కు సాక్షిగా, సాయంత్రపు చల్లగాలి సాక్షిగా నేను నీ దాన్ని. నువ్వు కోరుకున్న బంగారు భవిష్యత్తుకి నేను అడ్డురాను- అనుకుంటూ కళ్లనీరు కారుస్తూ పడుకుంది.




రాత్రి పదయినా ఇవతలకి రాని కూతుర్ని పిలుద్దామని లోపలికి తొంగి చూసిన సుజాత సుఖంగా నిద్రపోతున్న రేఖని చూసి పిలవకుండా వెళ్లిపోయింది. ఒక గంట తర్వాత పాలు కలిపి తెచ్చిన సుజాత- రేఖ ఎంత కదిపినా కదలకపోయేసరికి కుదుపుతూ గట్టిగా ఏడవసాగింది. పురుషోత్తం భయపడి అంబులెన్స్‌కి ఫోనుచేసి అర్ధరాత్రి హాస్పిటల్లో చేర్చాడు.

''ఏమైంది''

''ఫుడ్ పాయిజన్''

''ఏం తిన్నది?''

పరాకుగానో కావాలనో? ప్రశ్నలు.

''పరీక్ష తప్పిందా?''

''లవ్వా?''

ఇలా అందరూ తలో మాట అన్నారు. ఒకటే గొడవ. ఖాళీ టిన్నులు కనపడ్డాయి. ఉత్తరాల్లాంటివి ఏమీ లేవు. పరీక్ష కూడా తప్పలేదు. ఒక్క మార్కులో ఫస్ట్‌క్లాస్ రాలేదు. అంతే. పరాకుగా తారీఖు చూడకుండా టిన్ ఫుడ్ తింది అన్న విషయం నిర్ధారణ అయింది. స్టమక్ వాష్ చేశారు. ఆక్సిజన్ పెట్టారు. పల్స్ మానిటర్ చేశారు. తతంగం అంతా పూర్తయింది. రేఖకి మెలకువ రాలేదు. తెలివి రాకపోతే కష్టం. బ్రెయిన్ డామేజి అవుతుందన్నారు. ఊపిరితిత్తుల దాకా విషం పాకింది అంటూ డాక్టర్లు తలో అభిప్రాయం వెలిబుచ్చారు. సుజాత వెర్రిదానిలాగా రేఖకి దూరంగా కుర్చీలో ఓ మూల కూర్చుంది. రెండు రోజులు భారంగా గడిచాయి. తిండి, నిద్రలేని సుజాత జరుగుతున్న దానితో సంబంధం లేనట్లు రాయిలాగా కూర్చుంది అట్లాగే.

రేఖ కాలేజీ పిల్లలు అంతా వచ్చారు. చూశారు. కొంతమంది వరండాల్లో బైబిల్ చదివారు, కొంతమంది మృత్యుంజయ స్తోత్రం చదివారు. కొంతమంది నమాజు చేశారు. అందరు కళ్లు తుడుచుకుంటూ వెళ్లిపోయారు.

సాయంత్రం అవుతుండగా భవాని వచ్చింది పెద్ద పూల బొకే పట్టుకుని, నేరుగా సుజాత దగ్గరికి వెళ్లి ''ఇంట్లో తినడానికి పనికి వచ్చే వస్తువులే ఉంచుకోవాలి. పిల్లల్ని జాగ్రత్తగా పెంచాలి. ఇది చాలా ముఖ్యం'' అంది.

నెమ్మదిగా రేఖ దగ్గరగా వెళ్లి పూలబొకే తల దగ్గర పెట్టింది. ''గాడ్ బ్లెస్ యు మై ఛైల్డ్'' అని తలమీద చెయ్యి వేసి వెళ్లిపోయింది.

వెళ్లిపోతున్న భవానికి హాస్పిటల్ మెట్ల మీద సారథి ఎదురైనాడు. భవాని ఆశ్చర్యపడి తత్తరపడింది. ఆవిణ్ణి తోసుకుని సారథి లోపలికి వెళ్లి రేఖ మంచం దగ్గర స్టూలు లాక్కుని కూర్చున్నాడు. డాక్టర్లు రాసిన ఛార్టు చదివాడు. బోర్లించి వున్న రేఖ అరచేతి క్రింద తన అరచెయ్యి పెట్టాడు. చేతిపైన ఉన్న సూదులు కదలకుండా తన వేలి ఉంగరం తీసి రేఖ వేలికి తొడిగాడు నెమ్మదిగా. చల్లగా ఉన్న రేఖ చేతికి ప్రియ స్పర్శ తెలిసిందో లేదో సారధికి తెలియలేదు. గొంతుకలో సుళ్లు తిరుగుతున్న దుఃఖం అదిమి పెట్టాడు. అలా ఎంతసేపు కూర్చున్నాడో సారధికి ఎవరు అడ్డుచెప్పలేదు. అర్ధరాత్రి డాక్టరు వచ్చి తట్టేవరకు సారథి మౌనంగానే ఉన్నాడు. కళ్లు తెరవకుండానే రేఖ అందర్నీ విడిచివెళ్లిపోయింది. కంటనీరు కార్చని సుజాత, నల్లబడిన ముఖంతో పురుషోత్తం సారధినే చూస్తున్నారు. సారధి లేచి రేఖ నుదురు గాఢంగా చుంబించాడు. 'ఫూలిష్ గర్ల్', 'ఫూలిష్‌గర్ల్' అంటున్న భవాని వంక ఓ వెర్రి చూపు చూసి వడి వడిగా వెళ్ళిపోబోయాడు సారథి. ''ముల్లు మనసులో విరిగింది. తియ్యలేవు'' అన్నాడు ఆమెని చూస్తూ!

☆

## దటీజ్ సెలీనా!

ఇటీవల వచ్చిన 'రెడ్' సినిమాలో డేరింగ్ పాత్రని పోషించిన సెలీనా జైట్లీ అలాంటి వేషం వేసినందుకు తానేమీ సిగ్గుపడడం లేదని సెలవిచ్చింది. 'చిన్న వయసులోనే భర్తల్ని పోగొట్టుకున్న ఆడవాళ్లు ఇంక మిగిలిన జీవితాన్ని అలాగే మోడులా గడిపేయాలనుకోవడం ఎంతమాత్రం న్యాయం కాదు. వాళ్లకి కూడా సెక్సువల్ నీడ్ ఉంటుందనే సంగతి సమాజం గ్రహించాలి. నా సినిమా చూసాక కొంతమందిలో అయినా ఈ మార్పు వస్తే నాకు సంతోషం' అంటోంది సెలీనా.

